# మహారాష్ట్ర శైక్షణిక పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషద్, మహారాష్ట్ర, పుణె
## నిపుణ్ భారత్ అధ్యయన అభ్యాస సర్వేక్షణ
## విషయం : ప్రథమ భాష (తెలుగు) – తరగతి : నాల్గవది

**అధ్యయన ఫలితం నం. 1 :** పరిచిత పరిచ్ఛేదం ఉదా. కథ/కవితలు మొదలైన వాటిని గూర్చి సంభాషిస్తారు. ప్రశ్నలు అడుగుతారు. విషయం, చిత్రాలు, పాత్రలను గూర్చి తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తారు.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ఉపాధ్యాయులు కవితను రాగయుక్తంగా, లయబద్ధంగా పాడి వినిపించాలి.
- కవిత చదివేముందు, విద్యార్థులందరు కవిత శ్రద్ధగా వినాలని, తర్వాత దానికి సంబంధించిన ప్రశ్నలు అడుగుతానని ముందుగా సూచన ఇవ్వ,డి.
- ప్రతి విద్యార్థికి విడివిడిగా కవితను వినిపించి, తర్వాత కవితపై ఆధారపడి కిందనిచ్చిన ప్రశ్నలు అడగండి.
- ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వడానికి విద్యార్థికి 10 సెకండ్ల సమయం ఇవ్వండి, ఒకవేళ ఏ విద్యార్థయిన 10 సెంకడ్లలోపు ప్రశ్నకు జవాబు చెప్పక పోతే తర్వాత ప్రశ్న అడగండి.

**పఠన పరిచ్ఛేదం :**

నివారించు నివారించు, నీపరిసర కాలుష్యం
లేకుంటే చెడిఓవును, ఆవరణ ఆవశ్యం
ఇల్లు మాత్రమే కాదు, ఇరువైపుల వీధులనూ
శుభ్రపరచుకోవాలి, సుందరంముగ నిలపాలి
జనులకు అత్యవసరముగు, గాలి, నీటినన్నిటి నీ
కాలుష్యం నుండి మనం, కాపాడుట నేర్వాలి.
పట్నపు ధ్వని కాలుష్యం, పల్లెల జలకాలుష్యం
సత్వరం నివారించు, పరిసరాలు రక్షించు.

| ప్రశ్న | జవాబు |
|---|---|
| 1) కవితలో దేని గురించి చెప్పారు? | కాలుష్యం గూర్చి |
| 2) దేన్ని నివారించాలి? | పరిసర కాలుష్యాన్ని |
| 3) పట్నంలో ఎక్కువగా ఏ కాలుష్యం ఉంటుంది? | ధ్వని కాలుష్యం |
| 4) వేటిని మనం కాపాడుకోవాలి? | గాలి మరియు నీటిని |
| 5) ఏ యేకాలుష్యాలను సత్వరం నివారించాలి? | ధ్వని కాలుష్యం మరియు జలకాలుష్యాలను. |

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| కవిత విన్న తర్వాత 4 నుండి 5 ప్రశ్నలకు సరియైన జవాబులిస్తారు. | 3 |
| కవిత విన్న తర్వాత 2 నుండి 3 ప్రశ్నలకు సరియైన జవాబులిస్తారు. | 2 |
| కవిత విన్న తర్వాత కేవలం ఒకే ప్రశ్నకు సరియైన జవాబులిస్తారు. | 1 |
| కవిత విన్న తర్వాత ప్రశ్నలకు జవాబు ఇవ్వడానికి సంకోచిస్తారు లేదా ఏ ప్రశ్నకు గూడా సరియైన జవాబు ఇవ్వలేరు. | 0 |

**అధ్యయన ఫలితం నం. 2 :** పరిసరాలలోని విషయాలు, కవితలను గూర్చి తను పొందిన అనుభవాలను గూర్చి చెబుతారు. భోధన భాషా మాధ్యమ లేదా సొంత భాషలో పరిసరాలలోని సంఘటలను గూర్చి చెబుతారు.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ఉపాధ్యాయులు విద్యార్థులకు చిత్రంగల కార్డుషీట్ ఇచ్చి సూక్ష్మంగా పరిశీలించమని చెప్పండి.
- విద్యార్థులకు చిత్రాన్ని పరిశీలించుటకు అలాగే పోల్చుకొనుటకు ఎక్కువలో ఎక్కువ ఒక నిమిషం సమయం ఇవ్వండి.
- పరిశీలనానంతరం నాలుగు నుండి ఐదు వాక్యాలు చెప్పమని చెప్పండి.



**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| చిత్రంలోని విషయాలను దృష్టిలో పెట్టుకొని 4 నుండి 5 వాక్యాలు చెబుతారు. | 3 |
| చిత్రంలోని విషయాలను దృష్టిలో పెట్టుకొని 2 నుండి 3 వాక్యాలు చెబుతారు. | 2 |
| చిత్రం దేనికి సంబంధించిందో చెబుతారు. | 1 |
| ఏమి చెప్పలేరు. | 0 |

**అధ్యయన ఫలితం నం. 3 :** కుటుంబంలోని చర్చాగోష్ఠికి సంబంధించిన దానిగురించి మాట్లాడుతారు. తనకు నచ్చిన కృత్యం యొక్క సూచనాఫలకం, యోగ్య రీతిలో సరియైన ఉచ్ఛారణతో తెలిసిన పరిచ్ఛేదాన్ని చదువుతారు.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ఉపాధ్యాయులు, విద్యార్థులకు పరిచ్ఛేదం రాసిన కార్డుషీట్ చదవడానికివ్వండి..
- విద్యార్థిని పరిచ్ఛేదాన్ని శ్రద్ధగా చదవమని చెప్పండి, చదివిన తర్వాత ప్రశ్నలు అడుగుతానని సూచనప్రాయంగా చెప్పండి.
- విద్యార్థి ఏ పదమైన చదువునపుడు 5 సెకండ్లకంటె ఎక్కువ సమయం తడబడినచో, తర్వాత పదం చదవమని చెప్పండి.

**చిహ్నసంకేతాలు :**

1) తప్పుగా చదివిన లేదా చదువలేని పదాలను (/) ఈ చిహ్నంతో గుర్తించండి.

2) సరియైన విధంగా చదివిన పదాలను (∅) ఇలా గుర్తించండి.

**పరిచ్ఛేదం :**

ఉపాధ్యాయుడు : పిల్లలు! మీ చేతుల్లో రంగురంగుల పండ్లు భలేభలేగా కనబడుతున్నాయే!

విద్యార్థులు : నిన్న మీరు ఒక్కొక్కరిని ఒక్కొక్క పండు తెమ్మన్నారు కదా సార అందుకే తెచ్చాము.

శభాష్! మీరంతా తెచ్చిన పండ్లు ఇక్కడ పెట్టండి ఇప్పుడు ఫ్రూట్ సలాడ్ తయారు చేద్దాం. పండ్లన్నీ శుభ్రంగా కడగాలి. ఒక పెద్ద పళ్ళెం తీసుకోవాలి. నేను జామ, ఆపిల్, పీచ్, సీమరేగికాయలను ముక్కలుగా కోస్తాను. మీరు అరటి, నారింజ, దానిమ్మ పండ్లను ఒలిచి పళ్ళెంలో వేయండి. మీరు ద్రాక్ష, చెర్రీ, ఈత, ఖర్జూర, స్ట్రాబెరీపండ్లను కూడా జత చేయండి.

చూచారా! రంగురంగుల పండ్లతో రకరకాల రుచులతో ఎన్నో విటమిన్లతో మన ఫ్రూట్ సలాడ్ తయారయ్యింది. అందరికి పేపరు పళ్ళాలలో పంచేస్తా.

విద్యార్థులు లేప్పులు లేకుండా చదివిన పదాల సంఖ్య: .......... /70

చదవడానికి పట్టిన సమయం : ................ సెకండ్లు

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| నిర్ధారిత సమయంలో 50 నుండి 70 పదాలు స్పష్టమైన ఉచ్ఛారణతో, సరియైన గతితో మరియు ఆరోహణ అవరోహణ, విరామ చిహ్నాలతో చదువుట. | 3 |
| నిర్ధారిత సమయంలో 25 నుండి 49 పదాలు స్పష్టమైన ఉచ్ఛారణతో, సరియైన గతితో మరియు ఆరోహణ అవరోహణ, విరామ చిహ్నాలతో చదువుట. | 2 |
| నిర్ధారిత సమయం కంటె అధిక సమయంలో 10 నుండి 24 పదాలు, లేదా అక్షరాలు విడివిడిగా తడబడుట చదువుట. | 1 |
| ఏది గూడా సరిగా చదవడం లేదు, లేదా ఏమి మాట్లాడటం లేదు. | 0 |

**అధ్యయన ఫలితం నం. 4 :** పరిచిత పరిచ్ఛేదంలోని పాత్రల విషయమై మరియు ఘటనల సందర్భంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసేదరు. ఈ కృత్యానికి అధ్యయన ఫలితం 3 పరిచ్ఛేదాన్ని పరిగణించండి.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- విద్యార్థి పరిచ్ఛేదాన్ని చదవడం ఆపినపుడు, వారి ముందున్న పరిచ్ఛేదాన్ని వెంటనే వెనక్కితీసుకోవద్దు.
- విద్యార్థి ఒకసారి చదవగానే, పరిచ్ఛేదంపై ఆధారపడి ఒక్కొక్క ప్రశ్న అడగండి.
- ఒకవేళ విద్యార్థి 15 సెకండ్లలోపు జవాబు చెప్పడంలో విఫలమైనచో, ఆ ప్రశ్నకు 'జవాబు ఇవ్వలేదు' అని గుర్తు పెట్టి ముందుకెళ్ళండి.
- ప్రశ్నలు రెండుసార్లకు మించి అడగవద్దు. విద్యార్థి గనుక 'నాకు తెలియదు' అని అన్నచో, పర్యాయం 0/ తప్పు చిహ్నాన్ని పెట్టండి.

| ప్రశ్నలు | జవాబులు |
|---|---|
| 1) తరగతిలో ఈ రోజు ఏమి తయారు చేయనున్నారు? | ఫ్రూట్ సలాడ్ |
| 2) ఫ్రూట్ సలాడ్ తయారు చేయడానికి ఏయే పండ్లనుపయోగించారు? | జామ, ఆపిల్, పీచ్, సీమరేగికాయ, అరటి, నారింజ, దానిమ్మ, ద్రాక్ష, చేర్రీ, ఈత, ఖర్జూర, స్ట్రాబెర్రీ |
| 3) ఫ్రూట్ సలాడ్ ఎక్కడ తయారు చేస్తున్నారు? | తరగతి గదిలో |
| 4) ఫ్రూట్ సలాడ్ ఎవరెవరు కలిసి తయారు చేస్తున్నారు? | ఉపాధ్యాయుడు మరియు విద్యార్థులు |
| 5) మీరు ఫ్రూట్ సలాడ్ తయారు చేయడానికి ఏయే పండ్లను ఉపయోగిస్తారు? | తగిన జవాబులను స్వీకరించాలి. |

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| పరిచ్ఛేదాన్ని చదివిన తర్వాత 4 నుండి 5 ప్రశ్నలకు సరియైన జవాబులిస్తారు. | 3 |
| పరిచ్ఛేదాన్ని చదివిన తర్వాత 3 నుండి 4 ప్రశ్నలకు సరియైన జవాబులిస్తారు. | 2 |
| పరిచ్ఛేదాన్ని చదివిన తర్వాత 1 నుండి 2 ప్రశ్నలకు సరియైన జవాబులిస్తారు. | 1 |
| ప్రశ్నలకు జవాబు ఇచ్చేటపుడు సంకోచిస్తారు లేదా ఏ ప్రశ్నకు గూడా సరియైన జవాబు ఇవ్వలేరు. | 0 |

**అధ్యయన ఫలితం నం. 5 :** లేఖనం–పదాలు, నామ వాచకాలు క్రియావాచక పదాలను పునరావృతం చేసి (మళ్ళీ–మళ్ళీ) ఉపయోగించి రాస్తారు.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

➢ ఉపాధ్యాయులకు సూచనలు–ఉపాధ్యాయులు కింది పదాల మాదిరిగా ఇతర పదాలు రాయమని చెప్పండి. ప్రతి పదం చెప్పిన తర్వాత ఆ పదంలో పునరావృతం అయిన (మళ్ళీ మళ్ళీ వచ్చిన) ధ్వని/అక్షరం ఏది అని అడగండి.

**1) ప్రతి పదానికి జవాబియ్యడానికి 5 సెకండ్ల సమయమివ్వండి.**

**ఉదా :** దడదడ – దబదబ

1) కలకల – ...................... 2) ధగధగ – ......................

3) టపటప – ...................... 4) బిరబిర – ......................

**2) కింది వాక్యాలను క్రియావాచక పదాలనుపయోగించి పూర్తి చేయుము.**

1) నళిని పాటలు ...................... 2) రోహిత్ చిత్రం ......................

3) సమీర్ చాయ్ ...................... 4) సలీం పాఠశాలలో ......................

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| రెండు ప్రశ్నలలో కలిపి 6 నుండి 8 కృత్యాలకు సరియైన జవాబు రాస్తారు. | 3 |
| రెండు ప్రశ్నలలో కలిపి 4 నుండి 5 కృత్యాలకు సరియైన జవాబు రాస్తారు. | 2 |
| రెండు ప్రశ్నలలో కలిపి 1 నుండి 2 కృత్యాలకు సరియైన జవాబు రాస్తారు. | 1 |
| ఒక జవాబు గూడా రాయలేదు. | 0 |

❑❑❑